# చిన్న రైతులు 87%.. ఆధీనంలోని భూమి 48%

**రాంపురం పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని సారవంతమైన గంగా మైదానపు ఒండ్రునేలలో ఉంది. ఆ గ్రామంలోని వ్యవసాయం, ఆర్థిక వ్యవస్థ, జనాభా, సహజ వనరులు, నీటి పారుదల వంటి తదితర వివరాలను తెలుసుకుందాం.**




**రాంపురం-గ్రామ ఆర్థిక వ్యవస్థ**

**కీలక భావనలు**

- వ్యవసాయం- భారతదేశ గ్రామాల్లో ప్రధాన వృత్తి కార్యకలాపం.
- పశ్చిమ ఉత్తరప్రదేశ్- గంగానది ఒండ్రు నేలలు కలిగిన సారవంతమైన ప్రాంతం.
- పంజాబ్, హర్యానా- వ్యవసాయపరంగా సంపన్న రాష్ట్రాలు
- పర్షియన్ వీల్- రైతులు బావుల నుంచి నీరు తోడటానికి ఉపయోగించే పురాతన పరికరం.
- 2010లో సాగు విస్తీర్ణం- 140 మిలియన్ హెక్టార్లు
- చిన్న రైతులు- రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమి గల రైతులు. చిన్నరైతులు 87% ఉండగా వారి ఆధీనంలో ఉన్న భూమి 48%.
- భౌతిక పెట్టుబడి- అనేక సంవత్సరాల పాటు వస్తూత్పత్తికి దోహదపడే యంత్రాలు, భవనాలు మొదలైనవి.
- గ్రామీణ కార్మికులు- 2009-10లో భారతదేశ గ్రామీణ కార్మికుల్లో 32 శాతం మంది వ్యవసాయేతర పనుల్లో ఉన్నారు.

**రాంపురం వ్యవసాయం**

- రాంపురం పశ్చిమ ఉత్తరప్రదేశ్‌లోని సారవంతమైన గంగా మైదానపు ఒండ్రునేలలో ఉంది.
- పంజాబ్ హర్యానాతో పాటు పశ్చిమ ఉత్తరప్రదేశ్ వ్యవసాయపరంగా సంపన్న ప్రాంతం.
- రాంపురానికి మూడు కిలోమీటర్ల దూరంలో రాయ్‌గంజ్, 12 కి.మీ దూరంలో జహంగీరాబాద్ పట్టణాలు ఉన్నాయి.
- రాంపురంలో ఎడ్ల బండ్లు, జట్కా బండ్లు, బోగీలు (బర్రెలు, దున్నపోతులు లాగే చెక్క బండ్లు) రవాణా సాధనాలుగా ఉన్నాయి. ఈ గ్రామంలో ప్రధాన వృత్తి వ్యవసాయం.
- ఇక్కడ వర్షాకాలంలో జొన్న, సజ్జలు, అక్టోబర్, డిసెంబర్‌ల మధ్యకాలంలో బంగాళదుంప, చలికాలంలో గోధుమ పంటలు సాగు చేస్తారు. కొంత విస్తీర్ణంలో చెరకు పంటను సాగు చేస్తారు. ఇది సంవత్సరకాలపు పంట.

**భూమి ఇతర సహజ వనరులు**

- భూమిని కొలవడానికి హెక్టారును ప్రామాణిక కొలమానంగా ఉపయోగిస్తారు. రెండున్నర ఎకరాలను హెక్టారుగా పరిగణిస్తారు.
- హెక్టారు అంటే 10,000 చదరపు మీటర్లు. గ్రామాల్లో ఎకరాలు, సెంట్లు, గుంటలు అనే స్థానిక కొలమానాలు కూడా కలవు.
- ఒకే విస్తీర్ణంలో సంవత్సరంలో ఒకటి కంటే ఎక్కువ పంటలను సాగు చేయడాన్ని 'బహుళ పంటల సాగు' అంటారు. భూమి నుంచి ఉత్పత్తి పెంచటానికి ఇది అత్యంత సాధారణమైన పద్ధతి.
- పంట రుతువులు ప్రధానంగా రెండు- ఖరీఫ్ (వర్షాకాలం), రబీ (శీతాకాలం)

**నీటి పారుదల**

- రాంపురం గ్రామంలో అభివృద్ధి చెందిన నీటి పారుదల వ్యవస్థ ఉంది. ఈ గ్రామానికి విద్యుత్తు సౌకర్యం చాలా ముందుగానే వచ్చింది. దీంతో నీటిపారుదల వ్యవస్థ రూపు రేఖలు మారిపోయాయి.
- గతంలో బావి నుంచి నీటిని తోడటానికి ఉపయోగించే పర్షియన్ వీల్ స్థానంలో విద్యుత్‌తో నడిచే బోరుబావులు వాడుకలోకి వచ్చాయి.
- ఫలితంగా 1970 దశాబ్ది మధ్యకాలం నాటికి 264 హెక్టార్ల వ్యవసాయ భూమికి నీటిపారుదల సౌకర్యాలు కల్పించారు.
- దేశంలో నదీ మైదానాలు, కోస్తా ప్రాంతాల్లో మాత్రమే సాగునీటి సదుపాయాలు బాగున్నాయి. దీనికి విరుద్ధంగా దక్కన్ పీఠభూమి వంటి ప్రాంతాల్లో సాగునీటి సదుపాయాలు తక్కువ.
- ఈనాటికి సాగు విస్తీర్ణంలో 40 శాతం కంటే తక్కువ విస్తీర్ణానికి మాత్రమే సాగునీటి సదుపాయం ఉంది. మిగిలిన భూమిలో వ్యవసాయం వర్షాధారంగా మాత్రమే సాగుతుంది.

**భూ పంపిణీ**

- రాంపురంలో మొత్తం జనాభా 2,660
- మొత్తం కుటుంబాలు 450
- భూమి లేని కుటుంబాలు (వీరిలో అధికులు దళితులు)- 150 (1/3వ వంతు)
- రెండు హెక్టార్లు మించిన భూమి గల కుటుంబాలు- 60
- రెండు హెక్టార్ల కంటే తక్కువ గల చిన్న సన్నకారు రైతు కుటుంబాలు-240
- అన్నదమ్ముల మధ్య భూపంపిణీ వల్ల సగటు రైతు పరిమాణం తగ్గుతున్నది.

**ఉత్పత్తి నిర్వహణ**

- ప్రజలకు అవసరమైన వస్తువులు, సేవలందించడమే ఉత్పత్తి ఉద్దేశం. వీటిని ఉత్పత్తి చేయడానికి అనేక వస్తువులు కావాలి.
- భూమి, శ్రమ, భౌతిక పెట్టుబడులను కలుపుకొని వ్యక్తులు లేదా వ్యాపారవేత్తలు ఉత్పత్తి చేస్తారు. వీటిని ఉత్పత్తి కారకాలు అంటారు.

**వస్తుసేవల ఉత్పత్తికి అవసరమైన వస్తువుల వర్గీకరణ**

- సహజ వనరులు - భూమి, నీరు, అడవులు, ఖనిజ లవణాలు వంటి వనరులు అవసరం.
- శ్రామికులు- శ్రమ అంటే ఉత్పత్తికి అవసరమైన మానవ ప్రయత్నాల సమూహం. ఉత్పత్తి ప్రక్రియల నిర్వహణకు చదువుకున్న నైపుణ్యాలు కలిగిన కార్మికులు, శారీరక శ్రమ చేసే కార్మికులు అవసరం. **ఉదా:** ఇంజినీరు, మేనేజరు, అకౌంటెంట్, సేల్స్ రిప్రజెంటేటివ్, రోజువారీ కూలీలు
- పెట్టుబడి రెండు రకాలు. ఎ) పనిముట్లు, యంత్రాలు, భవనాలు. ఇవి వస్తు తయారీలో అనేక సంవత్సరాల పాటు పని చేస్తాయి. వీటికి కొంత మరమ్మతు నిర్వహణ అవసరమవుతుంది. ఉదా: నాగలి, కంప్యూటర్ యంత్రాలు. వీటిని స్థిర పెట్టుబడి లేదా భౌతిక పెట్టుబడి అంటారు. బి) అవసరమైన ముడి సరుకు, డబ్బు, వస్తువుల తయారీకి ముడి పదార్థాలు, ఉత్పత్తి ప్రక్రియలు పూర్తి చేయడానికి నిర్వాహక పెట్టుబడి అవసరమవుతాయి. ముడి సరకులు, డబ్బుల అవసరాన్ని నిర్వాహక పెట్టుబడి అంటారు. ఈ పెట్టుబడి ఉత్పత్తి ప్రక్రియలో పూర్తిగా వినియోగించబడి చివరకు మిగలవు.
- జ్ఞానం, వ్యాపార దక్షత- భూమి, శ్రమ, భౌతిక పెట్టుబడి ఉపయోగించుకుని సరుకులు లేదా సేవలు ఉత్పత్తి చేయటానికి ఉత్పత్తి ప్రక్రియకు సంబంధించిన జ్ఞానం, ఆత్మవిశ్వాసం తప్పనిసరిగా ఉండాలి. భౌతిక పెట్టుబడులు ఉన్నవారు లేదా నియమించుకున్న మేనేజర్లు ఈ ప్రక్రియలో దోహదపడతారు. ఉత్పత్తిదారులు లాభాలు పొందవచ్చు లేదా నష్టపోవచ్చు.

**రాంపురంలో వ్యవసాయేతర పనులు**

- రాంపురంలో 25శాతం మంది వ్యవసాయేతర పనుల్లో నిమగ్నమై ఉన్నారు.
- గ్రామాల్లో వ్యవసాయేతర పనులు.
  1. పాడి పరిశ్రమ,
  2. చిన్నతరహా వస్తువుల తయారీ,
  3. దుకాణాల నిర్వహణ,
  4. రవాణా కార్యకలాపాలు
- గ్రామాల్లో వ్యవసాయం తర్వాత రెండో ప్రధాన కార్యకలాపం- పాడి పరిశ్రమ, పాడి పరిశ్రమలో ఉత్పత్తి కారకాలు భూమి-సొంత కొట్టం (షెడ్), శ్రమ-కుటుంబ శ్రమ, భౌతిక పెట్టుబడి- పశువుల సంతలో కొన్న గేదెలు, నిర్వహణ పెట్టుబడి-పశువుల మేత, మందులు
- రాంపురం రైతులు రాయ్‌గంజ్‌లో పాలు అమ్ముతారు, జహంగీరాబాద్‌కు చెందిన ఇద్దరు వ్యాపారులు రాయ్‌గంజ్‌లో పాల సేకరణ శీతలీకరణ కేంద్రాలు ఏర్పాటు చేశారు. పాలను బులంద్ షహర్, ఢిల్లీ వంటి దూర ప్రాంతాలకు రవాణా చేస్తారు.

**చిన్నతరహా వస్తువుల తయారీ**

- రాంపురంలో వస్తువుల తయారీలో ఉపాధి పొందేవారు 50 కంటే తక్కువ మందే ఉన్నారు. పెద్ద నగరాలు, పట్టణాల్లో వలె కాకుండా తేలిక పద్ధతులు ఉపయోగించి చిన్న స్థాయిలో జరుగుతుంది. వీటిని సాధారణంగా ఇంటివద్ద గానీ, పొలం వద్ద గానీ పని చేస్తూ కుటుంబ శ్రమను ఉపయోగించి చేస్తారు. ఉదా: విద్యుచ్ఛక్తితో పని చేసే యంత్రంతో చెరకు రసం తీసి బెల్లం తయారు చేయడం. గతంలో ఎద్దులను ఉపయోగించి చెరకు రసం తీసేవారు. ఇక్కడ తయారు చేసే బెల్లంను జహంగీరాబాద్‌లో అమ్ముతారు.

**దుకాణాదారులు**

- హోల్‌సేల్ దుకాణాల నుంచి సరకులు తెచ్చి రాంపురంలో విక్రయించే వ్యాపారులు ఉన్నారు. బస్టాండుకు దగ్గరగా ఉన్న ఇళ్లలో కుటుంబాల వారు తమకు గల స్థలంలో దుకాణాలు తెరిచి శీతల పానీయాలు, మిఠాయిలు, కారా వంటివి విక్రయిస్తారు.
- కొంతమంది దుకాణాదారులు గ్రామంలో ఉత్పత్తి అవుతున్న వాటిని కొని, పెద్ద గ్రామాలు లేదా పట్టణాల మార్కెట్‌లలో అమ్ముతారు. ఉదా: పిండిమర నడిపే వ్యక్తి గ్రామంలోని చిన్న రైతుల నుంచి గోధుమలు కొని వాటిని రాయ్‌గంజ్‌లో అమ్ముతారు.
- పిండిమర నిర్వహించడం, గోధుమలు కొని అమ్మడం రెండూ వేర్వేరు వ్యాపారాలు.

**రవాణా వేగంగా అభివృద్ధి చెందుతున్న రంగం**

- రిక్షాలు, జట్కాలు, జీపు, ట్రాక్టర్, లారీ, బస్సు వంటి రవాణా సాధనాలు అందుబాటులో ఉంటున్నాయి. వీటి ద్వారా డ్రైవర్లు, క్లీనర్లు, మెకానిక్‌లు, ఎద్దుల బండ్లు నడిపేవారు మొదలైనవారు ఉపాధి పొందుతున్నారు.
- గత కొద్ది కాలంగా రవాణా రంగంలో ఉన్న వారి సంఖ్య పెరుగుతున్నది. ఎద్దుల బండ్ల వంటివి వ్యవసాయ కూలీలు, చిన్న రైతులకు రెండో ఉపాధిగా అదనపు ఆదాయాన్ని కల్పిస్తున్నాయి.

**ప్రాక్టీస్ బిట్స్**

1. కింది వాటిలో వ్యవసాయేతర కార్యకలాపం?
   1) చేపల పెంపకం
   2) అటవీ ఉత్పత్తుల సేకరణ
   3) పశుపోషణ
   4) గ్రామీణ దుకాణాల నిర్వహణ
2. ఒక హెక్టారుకు ఎన్ని చదరపు మీటర్లు?
   1) 100  2) 1000
   3) 10,000  4) 1,00,000
3. కింది వాటిలో సంవత్సర కాలపు పంట?
   1) వరి  2) గోధుమ
   3) చెరకు  4) శనగలు
4. వ్యవసాయ నీటి పారుదల వ్యవస్థలో గొప్ప మార్పు తీసుకొచ్చినది?
   1) డీజిల్  2) విద్యుత్
   3) సౌరశక్తి  4) పవనశక్తి
5. రెండు హెక్టార్ల కంటే తక్కువ భూమి గల రైతులు?
   1) చిన్న రైతులు
   2) మధ్య తరగతి రైతులు
   3) పెద్ద రైతులు  4) భూస్వాములు
6. భారతదేశంలో 13 శాతం గల మధ్య తరగతి పెద్ద రైతుల ఆధీనంలో గల సాగుభూమి శాతం?
   1) 13  2) 20
   3) 36  4) 52
7. కింది వాటిలో భౌతిక పెట్టుబడి కానిది?
   1) పనిముట్లు  2) యంత్రాలు
   3) ముడిసరుకు  4) భవనాలు

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 1. 4 | 2. 3 | 3. 3 | 4. 2 |
| 5. 1 | 6. 4 | 7. 3 | |

ఎస్ అండ్ ఎస్ పబ్లికేషన్స్ సౌజన్యంతో..

## విద్య, ఉద్యోగ సమాచారం

### టీసీఐఎల్‌లో..

**న్యూఢిల్లీలోని టెలికమ్యూనికేషన్ కన్సల్టెంట్ ఇండియా లిమిటెడ్ (టీసీఐఎల్)లో కాంట్రాక్టు ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 10
- పోస్టులు: జనరల్ మేనేజర్, అసిస్టెంట్ జనరల్ మేనేజర్, డిప్యూటీ మేనేజర్
- అర్హతలు, ఎంపిక తదితరాలు వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరి తేదీ: జూన్ 3
- వెబ్‌సైట్: https://www.tcil.net.in

### యంగ్ ప్రొఫెషనల్స్..

**ముంబయిలోని టెక్స్‌టైల్స్ కమిటీలో తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.**

- మొత్తం ఖాళీలు: 40
- పోస్టులు: యంగ్ ప్రొఫెషనల్-ప్రాజెక్ట్ అసిస్టెంట్ (టెక్స్‌టైల్ టెస్టింగ్)
- అర్హతలు, ఎంపిక వెబ్‌సైట్‌లో చూడవచ్చు
- దరఖాస్తు: ఆఫ్‌లైన్‌లో
- చివరి తేదీ: మే 31
- వెబ్‌సైట్: https://textilescommittee.nic.in

### పీహెచ్‌డీ ప్రవేశాలు

**నల్సార్ యూనివర్సిటీ ఆఫ్ లాలో పీహెచ్‌డీ కోర్సులో ప్రవేశానికి ప్రకటన విడుదలైంది.**


- ప్రోగ్రామ్: పీహెచ్‌డీ
- విభాగాలు: లా, సోషల్ సైన్సెస్, మేనేజ్‌మెంట్
- సీట్ల సంఖ్య: 15
- అర్హతలు: కనీసం 55 శాతం మార్కులతో సంబంధిత విభాగంలో పీజీ లేదా కంపెనీ సెక్రటరీ ఎగ్జామ్ లేదా తత్సమాన పరీక్షలో ఉత్తీర్ణులైన వారు
- ఎంపిక: ఎంట్రన్స్ టెస్ట్ ద్వారా
- దరఖాస్తు: ఆన్‌లైన్‌లో
- చివరితేదీ: జూలై 14
- వెబ్‌సైట్: https://nalsar.ac.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్

పోటీ పరీక్షల ప్రత్యేకం

- డీఎస్సీ: అర్థశాస్త్రం, మ్యాథమెటిక్స్ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# సైమన్ కమిషన్‌ను భారతీయులు ఎందుకు వ్యతిరేకించారు?




**139. రాష్ట్రపతి ఎన్నికల్లో ఎవరికి ఓటు హక్కు ఉండదు?**
1. విధాన పరిషత్ సభ్యులు
2. లోక్‌సభకు రాష్ట్రపతి నియమించిన సభ్యులు
3. రాజ్యసభకు రాష్ట్రపతి నియమించిన సభ్యులు
4. పైవారందరూ

**140. పార్లమెంట్ సమావేశాల్లో చర్చిస్తున్న అంశాలను నిలిపివేసి మరో ముఖ్యమైన అంశంపై చర్చించాల్సిందిగా ప్రవేశపెట్టే తీర్మానాన్ని ఏమంటారు?**
1. అవిశ్వాస తీర్మానం
2. వాయిదా తీర్మానం
3. సావధాన తీర్మానం
4. ఏదీకాదు

**141. కింది వాటిలో వేటికి పార్లమెంటు ప్రత్యేక మెజారిటీ, రాష్ట్రాల ఆమోదం అవసరం ?**
ఎ) రాష్ట్రపతి ఎన్నిక, దాని విధానం
బి) ఏడో షెడ్యూల్లోని జాబితా విషయంలో
సి) సుప్రీంకోర్టు, హైకోర్టు
డి) పార్లమెంటులో రాష్ట్రాల ప్రాతినిధ్యం
1) అన్నీ  2) ఏదీకాదు
3) ఎ, సి  4) ఎ, సి, డి

**142. కింది వాటిలో సరైంది ఏది?**
1. 1773 రెగ్యులేటింగ్ చట్టాన్ని 'మొదటి లిఖిత చట్టం' గా పేర్కొంటారు
2. 1861 కౌన్సిల్ చట్టం ద్వారా తొలిసారిగా పోర్టు ఫోలియో విధానం ఏర్పాటు చేశారు
3. 1858 విక్టోరియా మహారాణి ప్రకటన ద్వారా వైస్రాయ్ పదవి ఏర్పాటు చేశారు
4. పైవన్నీ

**143. 'లౌకికతత్వం' భారత రాజ్యాంగ మౌలిక లక్షణంగా సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పు ఇచ్చింది?**
1. ఎస్.ఆర్. బొమ్మై vs యూనియన్ ఆఫ్ ఇండియా
2. భరత్ కుమార్ vs కేరళ రాష్ట్రం
3. ఉన్నికృష్ణన్ vs ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం
4. కేశవానంద భారతి vs కేరళ రాష్ట్రం

**144 . కింది వాటిలో ప్రధానమంత్రికి సంబంధించి సరికానిది ఏది?**
1. విదేశంలో మరణించిన ఏకైక ప్రధాని -లాల్ బహదూర్ శాస్త్రి
2. మైనారిటీ ప్రభుత్వాన్ని నడిపిన ప్రధాని-పి.వి.నరసింహారావు
3. తక్కువ కాలం ప్రధానిగా పనిచేసిన వ్యక్తి - చరణ్‌సింగ్
4. సంకీర్ణ ప్రభుత్వాన్ని పూర్తి కాలం నడిపిన ప్రధాని-మొరార్జీ దేశాయ్

**145. 1976లో రాజ్యాంగ ప్రవేశికలో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా చేరిన పదాలేవి ?**
1. సర్వసత్తాక, ప్రజాస్వామ్య, గణతంత్ర
2. సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక
3. సామ్యవాద, లౌకిక, సమగ్రత
4. సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర

**146. జతపరచండి.**

| గ్రూపు-ఎ | గ్రూప్- బి |
|---|---|
| 1. సామాజిక అభివృద్ధి పథకం | ఎ. 1959, అక్టోబర్ 2 |
| 2. జాతీయ విస్తరణ సేవా కార్యక్రమం | బి. 1993, ఏప్రిల్ 24 |
| 3. పంచాయతీరాజ్ వ్యవస్థ | సి. 1952, అక్టోబర్ 2 |
| 4. నూతన పంచాయతీరాజ్ వ్యవస్థ | డి. 1953 |

1) 1-డి, 2-సి, 3-బి, 4-ఎ  2) 1-సి, 2-డి, 3-ఎ, 4-బి
3) 1-బి, 2-సి, 3-డి, 4-ఎ  4) 1-సి, 2-ఎ, 3-డి, 4-బి

**147. రాష్ట్రపతిని ఎన్నుకునే 'ఎలక్టోరల్ కాలేజీ'లో ఎవరు సభ్యులుగా ఉంటారు?**
1. పార్లమెంట్ సభ్యులు, అసెంబ్లీ సభ్యులు
2. ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు, ఎన్నికైన విధానసభ సభ్యులు
3. పార్లమెంట్ సభ్యులు మాత్రమే
4. ఎప్పటికప్పుడు ఎన్నికల సంఘం నిర్ణయిస్తుంది

**148. ఆర్థిక బిల్లుకు సంబంధించి సరికానిది?**
1. రాష్ట్రపతి ఆమోదంతో మొదట లోక్‌సభలో ప్రవేశపెట్టాలి
2. లోక్‌సభలో ఆమోదం పొందకపోతే ప్రభుత్వం కూలిపోతుంది
3. రాజ్యసభకు పంపినప్పుడు ఆమోదించి లేదా వ్యతిరేకించి 14 రోజుల్లో తిప్పి పంపాలి
4. రెండు సభల మధ్య విభేదాలు ఏర్పడితే రాష్ట్రపతి ఉమ్మడి పార్లమెంట్ సభ సమావేశాన్ని ఏర్పాటు చేస్తారు

**149. సుప్రీంకోర్టు ప్రారంభ అధికార పరిధిలోకి రాని అంశం?**
1. కేంద్ర- రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం
2. రాష్ట్రాల మధ్య వివాదాల పరిష్కారం
3. ప్రాథమిక హక్కుల పరిరక్షణ
4. ఏదీకాదు

**150. కింది వాటిలో సరైనవి ఏవి?**
ఎ. భారత రాజ్యాంగంలో ప్రారంభంలో 395 నిబంధనలు, 8 షెడ్యూళ్లు, 22 భాగాలున్నాయి
బి. ప్రస్తుతం 12 షెడ్యూళ్లు ఉన్నాయి
సి. ఐదో షెడ్యూల్‌లో షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగల పరిపాలనా వివరాలు ఉన్నాయి
డి. ఏడో షెడ్యూల్‌లో కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికారాల విభజన ఉంది
1) ఎ  2) డి
3) ఎ, బి, సి, డి  4) ఎ, బి

**151. ఇండియా పాలన బ్రిటిష్ చక్రవర్తి లేదా రాణి ఆధీనంలోకి వచ్చినట్లు బ్రిటిష్ విక్టోరియా రాణి ఎప్పుడు ప్రకటన చేసింది?**
1. 1857, నవంబర్ 1
2. 1857, డిసెంబర్ 1
3. 1858, అక్టోబర్ 11
4. 1858, నవంబర్ 1

**152. సైమన్ కమిషన్‌ను భారతీయులు ఎందుకు వ్యతిరేకించారు?**
1. ఈ కమిటీలో సభ్యులందరూ భారతీయులు అయినందుకు
2. ఈ కమిటీలో సభ్యులందరూ బ్రిటిషర్లు కావడం వల్ల
3. ఈ కమిటీలోని సభ్యులందరూ మహిళలు కావడం వల్ల
4. ఈ కమిటీలో సభ్యుడిగా గాంధీజీ ఉండటం వల్ల

**153. ' హెబియస్ కార్పస్' రిట్ ద్వారా పౌరులను మాత్రమే కాకుండా భారత భూభాగంలో నివసించే వారందరినీ రక్షించాలని సుప్రీంకోర్టు ఏ కేసులో తీర్పునిచ్చింది?**
1. వినీత్ నారాయణ vs కేంద్ర ప్రభుత్వం (1998)
2. ఉమ్ము సబీనా vs స్టేట్ ఆఫ్ కేరళ (2011)
3. కిశోర్ సమ్రితే vs స్టేట్ ఆఫ్ ఉత్తరప్రదేశ్ (2013)
4. విశ్వాస్ vs కేంద్ర ప్రభుత్వం (1983)

**154.భారత రాజ్యాంగం భారతదేశాన్ని ఏ విధంగా వర్ణించింది?**
1. స్వయం ప్రేరిత ఫెడరేషన్
2. కాన్ఫెడరేషన్
3. రాష్ట్రాల యూనియన్
4. ఫెడరేషన్

**155. కింది వాటిలో పంచశీల సూత్రం కానిది ఏది?**
1. అలీనం
2. శాంతియుత సహజీవనం
3. పరస్పర భౌగోళిక సమగ్రత, సార్వభౌమత్వం పట్ల గౌరవం
4. ఇతరుల అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకోకపోవడం

**156. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా సంస్థ (ఎం.ఎస్.ఎం.ఇ)లకు సంబంధించి కింది వాటిలో సరికానిది ఏది?**
1. జాతీయ జీడీపీలో ఎం.ఎస్.ఎం.ఇ వాటా 31 శాతం
2. తయారీ ఉత్పత్తిలో ఎం.ఎస్.ఎం.ఇ వాటా 34 శాతం
3. వ్యవసాయ రంగం తర్వాత ఎం.ఎస్.ఎం.ఇ రంగం అధిక ఉపాధిని కల్పిస్తుంది
4. భారత్ ఎగుమతుల్లో ఈ రంగం వాటా 15 శాతం

**157. ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక లోపాల కారణంగా ధరలు పెరగడాన్ని ఏమంటారు?**
1. వ్యవస్థాపూర్వక ద్రవ్యోల్బణం
2. మిశ్రమ ద్రవ్యోల్బణం
3. వ్యయ ప్రేరిత ద్రవ్యోల్బణం
4. డిమాండ్ ప్రేరిత ద్రవ్యోల్బణం

**158. 2022 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలని 2018-19 బడ్జెట్‌లో పేర్కొన్న విధంగా ఆదాయ రెట్టింపు కోసం చేపట్టిన చర్యలేవి?**
1. వచ్చే 'ఖరీఫ్' నాటికి ప్రభుత్వం ప్రకటించిన పంటలకు తగిన కనీస మద్దతు ధరను ఇవ్వడం ద్వారా వారి ఉత్పత్తి వ్యయం కంటే కనీసం 1 1/2 రెట్లు ధరలను ప్రకటించడం ఒక ఉద్దేశం
2. గ్రామీణ వ్యవసాయ మార్కెట్లను (Gr AMs ) 22,000 గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి చేసి, ఆధునీకరించడం
3. గ్రామీణ వ్యవసాయ మార్కెట్లను e - NAM లతో అనుసంధానించి, వాటిపై నియంత్రణలను తొలగించి, వాటి ద్వారా వినియోగదారులకు నేరుగా వ్యవసాయదారులకు అమ్ముకునే సౌలభ్యం కల్పించడం
4. పైవన్నీ

**159. భారతదేశంలో మొదటి సిమెంటు మిల్లును 1904లో ఏ ప్రాంతంలో ప్రారంభించారు?**
1. బెంగళూరు  2. పుణె
3. నల్లగొండ  4. మద్రాస్

**160. కింది వాటిలో ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన (PMSKY) లక్ష్యాలు ఏవి?**
1. సాగునీరు అందించడానికి పెట్టుబడులను పెంచడం
2. నీటి పారుదల ఉన్న వ్యవసాయ భూమి విస్తీర్ణం పెంచడం
3. నీటి పారుదలలో నీటి వృథాను అరికట్టడం
4. పొదుపుగా నీటిని ఉపయోగించడానికి సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించడం
1) 1, 2, 3  2) 2, 3
3) 1, 4  4) పైవన్నీ

**161. ఆర్థిక వ్యవస్థలో ద్రవ్యోల్బణం అధికంగా ఉన్నప్పుడు ద్రవ్య సప్లయ్‌ను ఏ విధంగా ప్రభావితం చేస్తుంది?**
1. ద్రవ్య సప్లయ్ స్థిరం
2. ద్రవ్య సప్లయ్ పెరుగుదల
3. ద్రవ్య సప్లయ్ తగ్గుదల
4. ద్రవ్య డిమాండ్, ద్రవ్య సప్లయ్‌కు సమానంగా ఉంటుంది

**162. కొత్త కేవైసీ నిబంధనలకు సంబంధించి విదేశీ పోర్ట్‌ఫోలియో ఇన్వెస్టర్లకు (FPI'S) ఊరటనిస్తూ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబీ నిర్ణయం తీసుకుంది. ఈ కొత్త కేవైసీ నిబంధనలపై ఎవరి అధ్యక్షతన గల అత్యున్నత స్థాయి సంఘం పలు వివాదాస్పద విషయాలపై మార్పులను సూచించింది**
1. ఆర్‌బీఐ మాజీ డిప్యూటీ గవర్నర్ హెచ్.ఆర్.ఖాన్
2. ఆర్‌బీఐ మాజీ గవర్నర్ రఘురామ్‌రాజన్
3. ఆర్‌బీఐ మాజీ గవర్నర్ సి.రంగరాజన్
4. ఆర్‌బీఐ మాజీ గవర్నర్ ఉర్జిత్ పటేల్

**163. మస్‌గ్రేవ్- మస్‌గ్రేవ్ అభిప్రాయంలో మంచి పన్నుల వ్యవస్థకు ఉండవలసిన లక్షణం?**
ఎ) ఆర్థిక వ్యవస్థలోని అసమర్థతను తొలగించడం
బి) సమత న్యాయాన్ని బట్టి పన్ను విధింపు
సి) ఆర్థిక స్థిరీకరణ ఆర్థికాభివృద్ధికి దోహదపడే విధంగా
డి) పన్నుల పరిపాలనా వ్యయం తక్కువగా ఉండటం
1. ఎ, బి  2. సి, డి
3. డి  4. ఎ, బి, సి, డి

**164. విద్యా ప్రమాణాలు, శ్రామిక నైపుణ్యం పెరిగితే మూలధన-ఉత్పత్తి నిష్పత్తి?**
1. పెరుగుతుంది
2. స్థిరంగా ఉంటుంది
3. తగ్గుతుంది
4. పెరుగుదలలో పెరుగుదల రేటు ఎక్కువ

**165. కిందివాటిలో పేదరికానికి కారణం కానిది?**
1. ఆదాయ అసమానతలు
2. నిరుద్యోగం
3. జనాభా పెరుగుదల
4. వ్యవసాయ రంగంలో ఉత్పాదకత ఎక్కువగా ఉండటం

**166. హైడ్రోజన్ వాయువును పంపి నూనెలను కొవ్వులుగా పరివర్తింపజేసే విధానం?**
1. సఫోనిఫికేషన్  2. ఆక్సిడేషన్
3. కార్బోనేషన్  4. హైడ్రోజనీకరణం

**167. తెల్ల రక్త కణాల ప్రధాన చర్య ఏమిటి?**
1. పోషక పదార్థాల తరలింపు
2. సంక్రమణాలను ఎదుర్కోవడం
3. ప్రాణవాయువును తరలించడం
4. శక్తిని కల్పించడం

**సమాధానాలు**

| | | | |
|---|---|---|---|
| 139. 4 | 140. 2 | 141. 1 | 142.4 |
| 143. 1 | 144. 4 | 145. 3 | 146.2 |
| 147. 2 | 148. 4 | 149. 4 | 150.3 |
| 151. 4 | 152. 2 | 153. 2 | 154.3 |
| 155. 1 | 156. 4 | 157. 1 | 158.4 |
| 159. 4 | 160. 4 | 161. 2 | 162.1 |
| 163. 4 | 164. 3 | 165. 4 | 166.4 |
| 167. 2 | | | |

టాపర్స్ ఇన్‌స్టిట్యూట్, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్